క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోని టౌన్: వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి బుధవారం అభిమానుల ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పార్టీ అభిమానులు, తమ శ్రేయోభిలాషులు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని చెప్పారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



దాతకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేస్తున్న దృశ్యం

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరుకంద గ్రామంలో వెలసిన ఈరన్న స్వామి దేవాలయంలో చేపడుతున్న నిత్య అన్నదానానికి మంగళవారం భక్తులు విరివిగా విరాళాలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారని ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు తెలిపారు. పెద్దవాడుగూరు (అనంతపురం) వాస్తవ్యులైన బసవరాజు వారి కుంటుంబ సభ్యులు రూ.లక్షలను దేవాలయ కార్యాలయంలో ఆన్‌లైన్ రూపంలో అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలను, పూలమాల, స్వామి వారి శేష వస్త్రాలు, లడ్డులను, బాండును, ఫొటోను అందచి సత్కరించారు.

బీర లింగేశ్వరస్వామి పల్లకోత్సవం

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండగను పురస్కరించుకొని శ్రీ బీర లింగేశ్వర స్వామి పల్లకీ మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం గ్రామ వీధుల్లో పల్లకీలో ఊరేగించారు.

శివదీక్ష మాలధారణ

గోనెగండ్ల : మండల కేంద్రం గోనెగండ్లలో మండల (41రోజులు) శివదీక్షా కార్యక్రమం బుధవారం ఈశ్వరదేవాలయంలో కనుల పండువగా జరిగింది. మాల ధారణ కార్యక్రమం వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి ఆధ్వర్యంలో సాగింది. మండల దీక్ష స్వీకరించే వందలాది మంది భక్తులు ఉదయమే భక్తిశ్రద్ధలతో స్నానమాచరించి మాల ధారణ చేశారు.

బహుమతుల ప్రదానం

మంత్రాలయం: మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని 52బసాపురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలను వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు జి.భీమారెడ్డి ప్రారంభించారు. అనతంరం పోటీల్లో విన్నర్‌గా నిలిచిన ఎస్బీలైన్స్ జట్టుకు రూ. 15 వేలు, రన్నర్ జట్టుగా నిలిచిన భీమ11జట్టుకు రూ. 10 వేలు నగదును జి.భీమారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్‌లు నాగరాజు, హేమంత్, భీమ, ఉరుకుందు, వినోద్ ఉన్నారు.

కోడి పందెంరాయుళ్లు అరెస్ట్

ఆదోని అర్బన్: పట్టణంలోని రాయనగర్‌లో బుధవారం కోడి పందేలు ఆడుతున్న 16 మందిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.72 వేలు నగదు, 02 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నామన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వివరాలు వెల్లడించారు.

దైవదర్శనానికి వెళ్తూ ప్రమాదం

ఎమ్మిగనూరురూరల్ రంగారెడ్డి జిల్లా చెందిన అనంతరంగారెడ్డి కుటుంబ సభ్యులు 10 మంది కారులో మంత్రాలయానికి దైవదర్శనానికి వచ్చారు. బుధవారం సాయంత్రం మంత్రాలయంలో దర్శనం ముగించుకొని యాగంటికి పయనమయ్యారు. రాళ్లదొడ్డి సమీపంలో మలుపు వద్ద కారు అదుపు రోడ్డు పక్కన కాల్వ కల్వర్టుపైకి ఎక్కింది. దీంతో కారులో ఉన్న అనంతరంగారెడ్డికి తీవ్ర గాయం కాగా మిగతావారికి స్వల్పగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స కోసం గోనెగండ్ల 108 వాహనం

నివాళి

నందవరం : మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు బజారమ్మ(75) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. బుట్టా ఫౌండేషన్ అధినేత, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆటల పోటీలు

ఆదోని రూరల్/ఆదోని సెంట్రల్: సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని కల్లుబావి, బీసీ కాలనీ, పర్వతాపురం ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు, మ్యూజికల్ చైర్స్ లెమన్ స్పూన్ లాంటి తదితర పోటీలను నిర్వహించారు. నాయకులు రామాంజనేయులు, గోపల్, ముక్కన్న, లక్ష్మన్న, వీరేష్, వెంకటేశులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైభవం.. నీలకంఠేశ్వరుడి రథోత్సవం

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- ఉప్పొంగిన భక్తిభావం

ఎమ్మిగనూరు/ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో వెలసిన శ్రీ నీలకంఠేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం 6.10 గంటల నుంచి 6.45 గంటల వరకు మహారథోత్సవం కనుల పండువగా సాగింది. రథోత్సవంలో 2లక్షలకు వరకు భక్తజనం పాల్గొని తరించారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవమూర్తికి పురోహితులు విశిష్టపూజలు నిర్వహించారు. అనంతరం తేరుబజార్ వరకు ఉత్సవమూర్తిని కలశాలు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. తేరుబజార్‌లో స్వామి వారిని పీఠంపై ఆశీనులను చేసి హోమం నిర్వహించారు. పూర్ణకుంభంతో స్వామి వారికి నైవేద్యం సమర్పించి హోమం చుట్టూ స్వామి వారిని ప్రదక్షిణ చేయించారు. అనంతరం ఉత్సవమూర్తిని మహారథంపై ఆశీనులను చేసి భక్తజనాన్ని హారతితో ఆశీర్వదింపజేశారు. ఆశీస్సులు అందగానే రథోత్సవానికి పురోహితులు ఆరంభం పలికారు. భక్తజనులు హరనావుస్మరణ గావిస్తుండగా మహారథం ముందుకు సాగింది. రథోత్సవాన్ని లాగి స్వామివారి కృపను పొందాలని భక్తులు పోటీపడ్డారు. శ్రీమార్కెండేయస్వామి ఆలయం మీదుగా టోపయ్యగుడి సర్కిల్ వరకు రథయాత్రను సాగించి, అక్కడ మార్కెండేయస్వామి, ఎదురుబసవన్నకు విశిష్ట



నీలకంఠుడి రథశాల వద్దకు పూర్ణకుంభంతో వస్తున్న దృశ్యం

పూజలు నిర్వహించారు. అనంతరం మహారథాన్ని తిరిగి యథాస్థానానికి లాగి రథోత్సవానికి ముగింపు పలికారు. ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా తరలివచ్చారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పురోహితులు నిర్వహించిన విశిష్ట పూజాఘట్టాలు, నందికోళ్ల సేవ, మంగళవాయిద్యాలు, గొరవయ్యల నృత్యాలు, కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తజనాన్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు పూజా కార్యక్రమాన్ని, రథోత్సవాన్ని తిలకించేందుకు గాను మున్సిపల్ యంత్రాంగం మూడు ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. రథోత్సవం ముగిసిన వెంటనే చిరువ్యాపారులు తమ వ్యాపార షెడ్లను ఏర్పాటు చేసుకోవడంతో తేరుబజార్ షాపింగ్ బజారుగా మారింది.



హోమం నిర్వహిస్తున్న ధర్మకర్త నీలమురళీధర్, పూజ కార్యక్రమాన్ని తిలకిస్తున్న మాజీ ఎంపీ బుట్టారేణుక, ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బీవీ, ఎంపీ బస్తిపాటి నాగరాజు తదితరులు

రథోత్సవంలో ప్రముఖులు

అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ నీలకంఠేశ్వరస్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీ బుట్టారేణుక, ఎంపీ బస్తిపాడు నాగరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కే. జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ వీరశైవలింగాయత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వై రుద్రగౌడ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, మున్సిపల్



రథం ముందు గొరవయ్యల సందడి

కమిషనర్ గంగిరెడ్డి, ఆలయ ధర్మకర్త మురళీధర్, శివశంకర్, శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టా రంగయ్య, టౌన్‌బ్యాంక్ చైర్మన్ యూకే రాజు, బీఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భారీ బందోబస్తు

రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ బిందు మాదవ్ నేతృత్వంలో ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు, పట్టణ, రూరల్ సీఐలు శ్రీనివాసులు, మధుసూదన్‌రావు, శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో 400మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.

పోలీసుల అత్యుత్సాహం

మహారథోత్సవాన్ని తిలకించేందుకు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి వెంట వచ్చిన మండల పరిషత్ అధ్యక్షుడు కేశన్నపై పోలీసులు రథశాల వద్దకు వెళ్లనీయకుండా బయటే అడ్డుకొని జులుం ప్రదర్శించారు. ఎంపీపీ అని తెలిసినా లెక్కచేయలేదు. చివరికి ఎంపీపీని రథశాల వద్దకు పంపించారు. అయితే ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి వెంట ఎంతమంది వచ్చినా వారిని మాత్రం అడ్డుకోకపోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు.



ఎంపీపీ కేశన్నను రథశాల వద్దకు వెళ్లనీయకుండా అడ్డుకుంటున్న పోలీసులు

రమణీయం.. రామలింగేశ్వరుడి మహారథోత్సవం

- అశేష జనవహిని మధ్య ఉత్సవం
- భక్తులతో కిటకిటలాడిన రాంపురం క్షేత్రం
- హాజరైన ప్రముఖులు

మంత్రాలయం: మండలంలోని రాంపురం గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వరస్వామి జాతర మహోత్సవం రమణీయంగా జరిగింది. భక్తజనుల హర్షధ్వానాలు .. మంగళవాయిద్యాల మధ్య రామలింగేశ్వరుడు రాతిగాళ్ల మహారథంపై కొలువు దీరారు. అశేషభక్తజనుల మధ్య ఉత్సవమూర్తి ఎంతో వైభవంగా మహారథంపై ఊరేగారు. ఆలయ ధర్మకర్తలు టీటీడీ బోర్డు మాజీ సభ్యులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్వామివారి మహారథయాత్ర కనుల పండువగా సాగింది. రథోత్సవంలో ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వై.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్ గురురాజ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు.



అశేష భక్తజనం మధ్య సాగుతున్న రాలింగేశ్వరుడి రథోతవ్సం

ఉత్సవమూర్తికి గ్రామోత్సవం

ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవమూర్తి రామలింగేశ్వరుడికి గ్రామోత్సవం నిర్వహించారు. ధర్మకర్తల ఇంటి వరకు కడు వైభవంగా ఉత్సమూర్తిని ఊరేగించారు. అక్కడ స్వామి వారికి ప్రత్యేకపూజలు, మంగళహారతులు ఇచ్చి పల్లకీలో ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం అర్చకులు వేదపఠనాలు గావిస్తూ మహారథంపై కొలువుంచి యాత్రకు అంకురార్పణ పలికారు. శివనామస్మరణ పఠిస్తూ భక్తులు రథం గొలుసులను చేతబూని రథాన్ని ముందుకు లాగారు. ఆలయం నుంచి 100 మీటర్ల మేర రథాన్ని లాగి తిరిగి యథాస్థానానికి చేర్చారు. వేలాదిగా భక్తులు కర్ణాటక, ఆంధ్రప్రాంతాల నుంచి తరలివచ్చి రథోత్సవంలో పాల్గొన్నారు. తుంగాతీరమంతా భక్తులజనులతో కనువిందు చేసింది. రాంపురం క్షేత్రదారులు తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసాయి. చెక్కభజనలు, ఊయల ఆటలు భక్తులను ఆకట్టుకున్నాయి.



రథోత్సవ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు

జాతరకు తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కౌతాళం: ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్వ గ్రామం రాంపురం గ్రామంలో వెలసిన రామలింగేశ్వరస్వామి జాతరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రహల్లదచారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వందలాదిగా వాహనాల్లో తరలివెళ్లారు. సర్పంచ్ పాల్‌దినకర్, వైఎస్ ఎంపీపీ బుజ్జీస్వామి, నాయకులు అబ్దుల్‌సమద్, వడ్డెరాము, వెంకటరామరాజు, మల్లయ్య పలువురు పాల్గొన్నారు.



ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా తీసుకువస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వేముగోడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులతో బుట్టారేణుక

ఎమ్మిగనూరుటౌన్: గోనెగండ్ల మండల పరిధిలోని వేముగోడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బుధవారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టారేణుక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గోనెగండ్ల మండల పార్టీ కన్వీనర్, మాజీ ఎంపీపీ కేవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి ఆ గ్రామానికి చెందిన కె.దస్తగిరి, కె.రాజు, మనోహర్, దిద్దికాటి శేఖర్, రఘుబాబు, అశోక్, నాగార్జున, భాస్కర్, మహేష్, వేణులకు ఆమె పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు.

జాతరలో దొంగల చేతి వాటం

ఎమ్మిగనూరురూరల్: పట్టణంలో బుధవారం సాంయత్రం జరిగిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవంలో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. భక్తులకు చెందిన 11 తులాలకు పైగా బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. జాతరను తిలకించేందకు వచ్చిన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి మెడలో నుంచి దొంగలు బంగారు చైన్లు, తాళి పుస్తెలను లాక్కెళ్లారు. పట్టణానికి చెందిన సోమశేఖర్ మెడలోని 2 తులాల బంగారు చైన్, వీరయ్య శెట్టి మెడలో 3 తులాల చైన్, హైదరాబాద్ నుంచి జాతరకు వచ్చిన నవతి మెడలోని 4 తులాల తాళిబొట్టు, చైన్, బంగారు ఆభరణాలు, కోడుమూరుకు చెందిన రాజశేఖర్ మెడలోని తులం చైన్, డాలర్ కత్తిరించుకొని వెళ్లారు. అలాగే పట్టణానికి చెందిన కృష్ణారెడ్డి మెడలో తులం చైన్, డాలర్‌ను దొంగలు ఎత్తుక్కెళ్లారు. జాతరలో నిమిషాల వ్యవధిలో దొంగలు చోరీలకు పాల్పడటంతో బాధితులు లబోదిబో మంటున్నారు. అయితే జాతర సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి దొంగలు వచ్చినట్లు తెలుస్తుందని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. బంగారు అబరణాలతో పాటు సెల్ ఫోన్లు కూడ చోరీకి గురైనట్లు తెలుస్తోంది. బంగారు చోరీకి గురైన బాధితులు పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

మఠంలో చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

ఆదోని రూరల్: మండలంలోని సంతెకుడ్లూరు గ్రామంలోని శ్రీ అరుడ సిద్దలింగేశ్వరస్వామి మఠంలోని భీమక్క, మాదమ్మవ్వ దేవతల విగ్రహాల బంగారు తాళిబొట్లు, బంగారు గుండ్లను దొంగించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఇస్వీ ఎస్ఐ నాగేంద్ర మంగళవారం తెలిపారు. నిందితుడి వివరాలను విలేకరులకు వివరించారు. నిందితుడు హొళగుంద మండలం మద్దిలింగదహళ్లి గ్రామానికి చెందిన బారికి రామన్న అని, మంగళవారం ఉదయం ఆదోని-సిరుగుప్ప రోడ్డులోని చిన్నహరివాణం బస్ స్టాప్ వద్ద అరెస్టు చేశామని చెప్పారు. సదరు నిందితుడు నారాయణపురం గ్రామంలోని శ్రీరామమ్మ దేవాలయంలో, నాగనాథనహళ్లి గ్రామంలోని శ్రీ మారెమ్మ దేవాలయంలో, మదిరె శ్రీ లింగమ్మవ్వ దేవతల విగ్రహాల తాళిబొట్లను సుమారు 9 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండి కిరీటము చోరీ చేసినట్లు తెలిపారు. వీటి విలువ రూ.1.30 లక్షలు ఉంటుందన్నారు. బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు.



పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆదోని సెంట్రల్: పట్టణంలోని శ్రీ జీహేశ్వర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2004-05వ సంవత్సరానికి చెందిన విద్యార్థులు బుధవారం కలుసుకున్నారు. చదువు ముగించుకొని ఉద్యోగ, వృత్తిరీత్యా అయా ప్రాంతాల్లో ఉన్నప్పటికి 20 సంవత్సరాలు తర్వాత కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు వెంకటేష్, నాగరాజ్, ధనుంజయ, నరసింహులు, శాంత, రాధ లను సన్మానించారు. పూర్వ విద్యార్థులు నాగేంద్ర, గురునాథ్, రంగనాయుడు, సురేష్, శాంతి, రేఖ, అంభిక, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రోత్సాహం





మొదటి బహుమతి పొందిన లక్ష్మీదేవికి వాషింగ్ మిషన్ అందజేస్తున్న బుట్టారేణుక, ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ఎమ్మిగనూరుటౌన్: సంస్కృతి సంప్రదాయాలను తమ వంతుగా ప్రోత్సహిస్తామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టారేణుక అన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆమెతో పాటు మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పరిశీలించారు. అనంతరం ఈ పోటీల్లో గెలుపొందిన లక్ష్మీదేవికి మొదటి బహుమతి వాషింగ్ మిషన్‌ను, రెండవ బహుమతి ప్రవల్లికకు ఫ్రిజ్, మూడవ బహుమతి ఇందిరకు మొబైల్ ఫోన్‌ను, నాల్గవ బహుమతి గెలుపొందిన వసుందరకు టీవీని, ఐదవ బహుమతి గెలుపొందిన మంజులకు గ్రైండర్‌ను పార్టీ నాయకుడు బుట్టా శివనీలకంఠతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వీర శైవలింగాయత్ అధ్యక్షుడు రుద్రగౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కామర్తి నాగేషప్ప, జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి, యూకే రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు ఎంకే శివప్రసాద్, అధికార ప్రతినిధి సునీల్‌కుమార్, గడ్డం నారాయణ రెడ్డి, నాయకులు శివప్ప గౌడ్, విరుపాక్షిరెడ్డి, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్‌లు,నాయకులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని కె.తిమ్మాపురం గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుడు బజారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలను సాయంత్రం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా నీలకంఠలు గ్రామానికి వెళ్లి మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. మొదటి బహుమతిగా టీవీ, రెండవ బహుమతి ఫ్యాన్, మూడవ బహుమతి కుకర్, నాల్గవ బహుమతి ఐరన్ బాక్స్, ఐదవ బహుమతి వాటర్ హీటర్, ఆరవ బహుమతి దోసెల పెన్నం అందజేశారు. నాయకులు కురవ బడేసాబ్, చెన్నప్ప, వెంకట్రాముడు, జక్కరయ్య, శ్రీనివాస రెడ్డి, మల్లికార్జున, చంద్ర, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బదినేహాల్, ఓబుళాపురంలో..

కౌతాళం: సంక్రాతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని బదినేహాల్ గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీను నిర్వహించారు. స్థానిక మల్లికార్జునస్వామి ప్రాంగణంలో పోటీలను నిర్వహించగా విజేతలకు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వీరభద్రగౌడ్, విశ్వనాథ్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమలో రైతు సంఘం నాయకులు ఈరన్న, అత్రిగౌడ్ యూత్ సభ్యులు వల్లభగౌడ్, శివకుమార్ పాల్గొన్నారు. అలాగే ఓబుళాపురం గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపు సాధించిన మహిళలకు కౌతాళం-2సాగు నీటి సంఘం అధ్యక్షుడు చిన్న సిద్దయ్య ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు.

ఆర్థిక సాయం

ఆదోని రూరల్: మండలంలోని పెద్దతుంబళం గ్రామంలో నిరుపేద కొండాపురం నాగవేణి అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న కాంట్రాక్టర్ బసవరాజు వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గ్రామానికి చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాలకు రూ.5 వేలను అందజేశారు. బసవరాజు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు. ధైర్యంగా ఉండాలని బాధితా కుటుంబాన్ని ఓదార్చారు. కొండాపురం చిన్నహనుమంతరెడ్డి, కొండాపురం హనుమంతరెడ్డి, ఈరన్న, తలారి రామాను, తిమ్మారెడ్డి, తిక్కయ్య తదితరులు ఉన్నారు.

స్వర్ణామృతప్రాసనం మందు పంపిణీ

ఆదోని అర్బన్: ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో వికాస తరంగిని వారి సహకారంతో దాత కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో బుధవారం స్థానిక అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో చిన్నారులకు స్వర్ణామృతప్రాసనం మందును పంపిణీ చేశారు. 189 మంది చిన్నారులకు మందు అందజేసినట్లు అవోపా అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, దాత కాకుబాళ్ నగేష్ తెలిపారు. కార్యక్రమంలో అవోపా ఆదోని పట్టణ కార్యదర్శి రఘు, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ఈరన్నశెట్టి, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

నారాయణపురంలో గిరక బండి పోటీలు

ఆదోని రూరల్: మండలంలోని నారాయణపురం గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామ స్థాయి గిరక బండి పోటీలను గ్రామపెద్దల ఆధ్వర్యంలో సర్పంచ్ పురుషోత్తమరెడ్డి, కమిటీ సభ్యులు పంపాపతి, శ్రీకాంత్, మల్లేష్, నరేష్, మహేష్ నిర్వహించారు. ఇందులో మొత్తం 8 జతల ఎద్దులు పాల్గొనగా.. ఐదు జతలు బహుమతులను అందుకున్నట్లు వారు తెలిపారు. మొదటి బహుమతి 10 తులాల వెండిని బర్మారెడ్డికి చెందిన వృషభాలు, రెండో బహుమతి ఐదు తులాల వెండి మేకల నాగప్ప ఎద్దులు, మూడో బహుమతి మూడు తులాల వెండి బంగి పంపాపతి వృషభాలు, నాలుగో బహుమతి రూ.2 వేలు నగదు బంగి మల్లేష్ ఎడ్లు, ఐదో బహుమతి రూ.1000 గొంగళి భీమలింగ వృషభాలు అందుకున్నాయన్నారు.